## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



# క్రైం కౌంటర్

RNI : APTEL/2015/62250

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు వార పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 248 | ఆదివారం 17- 05 - 2026 | పేజీలు : 8 | వెల. 2/-









# వారి నమ్మకం నన్ను అలసిపోనివ్వదు

**ఢిల్లీ, మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్కక్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ మీతోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు మీతో ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యాయనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.



# లంచ్ బాక్స్‌తో సచివాలయానికి..

## సాధారణ ఉద్యోగిలా సీఎం విజయ్ సరికొత్త పంథా!

## సమయపాలనతో ఆకట్టుకుంటున్న సీఎం

తమిళనాడు రాజకీయాల్లో చారిత్రక విజయం సాధించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నటుడు సి. జోసెఫ్ విజయ్, తన విలక్షణమైన పనితీరుతో వార్తల్లో నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే ఆయన అనుసరిస్తున్న క్రమశిక్షణ, సమయపాలన రాష్ట్ర అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఓ సాధారణ ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగా ఆయన వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మే 10న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ ప్రతిరోజూ నిర్దేశిత సమయానికి పావుగంట ముందే చెన్నైలోని సెయింట్ జార్జ్ కోటలో ఉన్న సచివాలయానికి చేరుకుంటున్నారు. ఇంటి నుంచి స్వయంగా లంచ్ బాక్స్ తెచ్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. భోజన విరామ సమయంలో కూడా తన ఛాంబర్‌కే పరిమితమై, భోజనం ముగించి వెంటనే తిరిగి విధుల్లో నిమగ్నమవుతున్నారు.

# చైనాతో యుద్ధం చేయలేం: ట్రంప్



**మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తైవాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. తైవాన్ స్వాతంత్ర్యం కోసం చైనాతో పోరాడడం కుదరదని తేల్చి చెప్పేశారు. ఇటీవల చైనా పర్యటన ముగించుకుని తిరిగి అమెరికా చేరుకున్న ట్రంప్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. తైవాన్‌కు చైనా కేవలం 95 కిలో మీటర్ల దూరంలో ఉందని, అమెరికా 15 వేల కి.మీ. దూరంలో ఉందని వ్యాఖ్యానించారు'ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్ సంయమనం పాటించాలి. తైవాన్‌కు అమెరికా చాలా దూరంలో ఉంది. ఏదైనా జరిగితే మేం వేగంగా స్పందించడం కష్టమే. పైగా, చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం. తైవాన్ కోసం చైనాతో యుద్ధం చేయాలనుకోవడం లేదు' అని ట్రంప్ తేల్చి చెప్పారు. అలాగే తైవాన్‌కు ఇవ్వాల్సిన 14 బిలియన్ డాలర్ల ఆయుధాల ప్యాకేజీపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ట్రంప్ తెలిపారు తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది ఆ ప్రయత్నాలను అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ట్రంప్ కూడా చైనా తీరుపై విమర్శలు గుప్పించారు. అయితే తాజా పర్యటన తర్వాత ట్రంప్ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. కాగా, అమెరికా-చైనా సంబంధాల్లో తైవాన్ అత్యంత కీలక అంశమని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తనతో అన్నారని ట్రంప్ వెల్లడించారు. 'మేము రాత్రంతా తైవాన్ గురించే మాట్లాడాం' అని తెలిపారు.

# ఏపీ ఐసెట్-2026 ఫలితాలు విడుదల

**అమరావతి, మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ http://cets.apsche.ap.gov.in/ICETలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు

# మరోసారి పెట్రోల్ ధర పెంపు?



**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచకతప్పదా? అంటే అవుననే అంటున్నారు ఆర్థికవేత్తలు. ఆయిల్ మార్కెటింగ్ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ధరలను మరో రూ. 10ల మేర పెంచాల్సి రావొచ్చని అంటున్నారు. ఈ మేరకు ఆర్థిక సేవల

2లో



# ఉపాధి శ్రామికుల దుర్మరణం దిగ్భ్రాంతికరం

**అమరావతి, మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కాకినాడ రూరల్ మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు

2లో



# 'తల్లికి వందనం' మరింత పెంచుతాం..

**శ్రీకాకుళం, మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సీఎం నారా చంద్రబాబు నాయుడు శనివారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. నరసన్నపేట నియోజకవర్గంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు దేశంలో, రాష్ట్రంలో జనాభా పెరుగుదలను

2లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# మరోసారి పెట్రోల్ ధర పెంపు?

సంస్థ ఎమ్‌కే గ్లోబల్ ఒక నివేదికను విడుదల చేసింది.పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఫలితంగా దేశీయంగా కూడా ధరలు పెంచకపోతే ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల నష్టాలు మరింత పెరుగుతాయని ఎమ్‌కే గ్లోబల్ సంస్థ పేర్కొంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను సగటున రూ.3 మేర పెంచింది. అంతకుముందే ప్రభుత్వం ఇంధనాలపై ఎక్సైజ్ డ్యూటీలో లీటరుకు రూ.10ల మేర కోత పెట్టింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల నష్టాలను సగానికైనా తగ్గించుకునేందుకు వచ్చే రెండు మూడు వారాల్లో ధరలను లీటరుకు రూ.10 చొప్పున పెంచే అవకాశం ఉందని అంచనా వేసింది. ఒక్కసారిగా లేక విడతల వారీగా ఇంధన ధరలు రాబోయే రోజుల్లో పెరగవచ్చని తన నివేదికలో అంచనా వేసింది.అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 10 డాలర్ల మేర పెరిగితే దేశంలో ద్రవ్యోల్బణం 0.3 శాతం మేర పెరుగుతుందని కొందరు ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. కరెంట్ అకౌంట్ లోటు కూడా 0.3 శాతం మేర పెరుగుతుందని అంటున్నారు. ముడి చమురు ధరల్లో పెరుగుదల కారణంగా ఇప్పటికే జీడీపీ కుదింపునకు సంబంధించిన అంచనాలు కూడా వెలువడటం మొదలైందని చెబుతున్నారు. ఇక దేశీయంగా ఇంధన ధరలు 3 నుంచి 5 శాతం మేర పెరిగితే రిటైల్ ద్రవ్యోల్బణం 0.15–0.25 శాతం మధ్య పెరుగుతుందని కూడా నిపుణులు చెబుతున్నారు.

## ఉపాధి శ్రామికుల దుర్మరణం దిగ్భ్రాంతికరం

దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు.పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

## 'తల్లికి వందనం' మరింత పెంచుతాం..

అరికట్టడమే ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేస్తే.. ఇప్పుడు కాలం మారిందన్నారు. రాష్ట్రంలో మారుతున్న జనాభా గమనాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సమాజంలో ఓ కొత్త చర్చకు దారితీశాయి. పిల్లలు భారం కాదని, వాళ్లే మన అసలైన సంపదంటూ ఆయన సరికొత్త నినాదాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'ఒకప్పుడు వనరుల కొరత, ఆర్థిక ఇబ్బందుల కారణంగా 'ఒకరు లేదా ఇద్దరు ముద్దు' అనే విధానాన్ని సమాజంలోకి తీసుకెళ్లాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జననాల రేటు ప్రమాదకర స్థాయికి పడిపోతోంది. యువత సంఖ్య తగ్గి, వృద్ధుల శాతం పెరిగితే భవిష్యత్తులో శ్రామిక శక్తి కొరత ఏర్పడుతుంది. దీనివల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. జపాన్, చైనా సహా కొన్ని ఐరోపా దేశాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న జనాభా క్షీణత సంక్షోభం ఏపీకి రావొద్దు. జనాభా సమతుల్యతను కాపాడేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. ఇందులో భాగంగా మూడో బిడ్డ పుట్టిన వెంటనే ఆ కుటుంబానికి రూ.30,000, నాలుగో బిడ్డ పుట్టిన వెంటనే రూ.40,000 తక్షణ ఆర్థిక సహాయం అందిస్తాం. పిల్లలు భారం కాదు, వాళ్లే మన అసలైన సంపద' అని అన్నారు.

గత ఐదేళ్ల అరాచక పాలనకు స్వస్తి పలికి, ప్రజల ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, ప్రభుత్వ భవిష్యత్తు కార్యాచరణపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

'ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం కింద ప్రతి తల్లికి రూ.15,000 అందిస్తోంది. భగవంతుడు కరుణించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైతే భవిష్యత్తులో ఈ సహాయాన్ని మరింత పెంచుతాం. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం. ఐదేళ్ల కాలంలో 'గొడ్డలి పార్టీ' ఎన్నో అరాచకాలు సృష్టించింది. భూ రికార్డులను మార్చేసి, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వంటి చట్టాలతో ప్రజల ఆస్తులను గందరగోళంలోకి నెట్టింది. ఆ అరాచకాలను రాష్ట్ర ప్రజలంతా చూశారు, సరైన తీర్పు ఇచ్చారు. ఇకపై ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో ఎక్కడా భూ తగాదాలు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే' అని అన్నారు.

## త్వరలో అందుబాటులోకి ఆర్టీసీ టూరిజం

**మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి: పర్యాటక అభివృద్ధి సంస్థ తరహాలో ఏపీ పీటీడీ టూరిజం త్వరలో అందుబాటులోకి రానుంది. రెండురోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీసీ ద్వారా టూరిజం అమలు చేయాలని ప్రకటించారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణానికి భరోసా ఉంటుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు తిరుపతి జిల్లాతోపాటు పొరుగు జిల్లాలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలు, విశేష సందర్శక ప్రాంతాలు, కేంద్రాలను గుర్తించి రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు.పర్యాటకులలో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ఆయా దేవాలయాల విశిష్టత, సందర్శకప్రాంతాల ప్రాముఖ్యతను కూడా తెలియజేస్తూ పెద్ద పెద్ద సూచికబోర్డుల ఏర్పాటుకు ప్రతిపాదించారు. రిలీజియస్ అండ్ పిలిగ్రిమైజ్, ఎకో, హెరిటేజ్ టూరిజంగా విభజించారు. ఏ రకపు బస్సులను, ఏ సమయంలో నడపాలన్న అంశాలపై చర్చించారు. చార్జీలు, టిక్కెట్ బుకింగ్, సిబ్బంది కేటాయింపులపై కూడా ఒక నిర్ణయానికి వచ్చారు. ఇలా తిరుపతి కేంద్రంగా నలుదిశలా ఆర్టీసీ ఆధ్వర్యంలో టూరిజం డెవెలప్మెంట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి.

# పెద్దవడుగూరు కేజీబీవీలో టాపర్లకు నగదు పురస్కారాలు

### ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ప్రతిభా పురస్కారాల పంపిణీ

**పెద్దవడుగూరు, మే 16 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పెద్దవడుగూరు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) నందు మండల స్థాయిలో పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 21 మంది విద్యార్థులకు ఘనంగా సత్కారం జరిగింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో మండల టాపర్లుగా నిలిచిన ఈ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో బారెల్ సాహెబ్ హాజరయ్యారు.మండల టిడిపి నేత చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర కేజీబీవీ స్థాయిలో ప్రథమ స్థానం, తాడిపత్రి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం, అలాగే మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి అద్భుత ప్రతిభ కనబరిచిన కుమారి ఖ.జయశ్రీ (590/600 మార్కులు) కు రూ. 10,000 నగదు పారితోషికం ఇచ్చి ఘనంగా సన్మానించారు. అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన లక్ష్మంపల్లి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని యు. ఆలియా మహమ్మద్ బేగం (576/600 మార్కులు) కు రూ. 5,000 నగదు పారితోషికం, తృతీయ స్థానంలో నిలిచిన చిత్రచేడు జడ్పీహెచ్‌ఎస్







విద్యార్థిని జి. హర్షలేఖ (561/600 మార్కులు) కు రూ. 2,500 నగదు పారితోషికాన్ని అందజేశారు. పెద్దవడుగూరు మండలంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో 988 మార్కులు సాధించి ప్రతిభ చాటిన టి. భావనకు రూ. 5,000 నగదు పారితోషికాన్ని బహూకరించారు. వీరితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన మరో 18 మంది ఎస్ఎస్‌సి మరియు ఇంటర్మీడియట్ టాపర్లకు ఒక్కొక్కరికి రూ. 1,000 చొప్పున నగదు పారితోషికం అందజేశారు. మొత్తం 21 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు ప్రత్యేక మోమెంటోలను అందజేసి అభినందించారు. ఈ విద్యా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో టిడిపి నేతలు కే. దివాకర్ రెడ్డి, టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి కేశవరెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, గంగరాజు,వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి, చిరంజీవి, మండల విద్యాశాఖ అధికారులు జి. రాముడు, గురు ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు, ఇందిరా రాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉష, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్పీలు, కేజీబీవీ సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 40 సంవత్సరాలు నిండిన డప్పు కళాకారులకు పింఛను మంజూరు చేయాలి... ఏపీ చర్మకారుల సేవా సంఘం.

అచ్చంపేట... 40 సంవత్సరాలు నిండిన డప్పు కళాకారులకు పింఛను మంజూరు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ చర్మ కారుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి దాసు పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకా భాస్కరరావు తెలిపినారు. రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు పిలుపుమేరకు శనివారం అచ్చంపేట మండలం చిగురుపాడు లో చర్మకారుల సేవా సంఘం మండల అధ్యక్షులు తుడుం ఇమ్మానుయేలు గృహములో విలేకరుల సమావేశంలో గార్లపాటి దాసు. చిలక భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో డప్పు కళాకారులకు పింఛను మంజూరు చేసి పక్కా గృహము లేని వారికి రెండు సెంట్లు స్థలం ఇచ్చి ప్రభుత్వ గృహం మంజూరు చేసి పక్కా గృహము నిర్మించాలి. డప్పు కళాకారులకు ఆర్టీసీ బస్సు ప్రయాణంలో రాయితీ ఇవ్వాలి. డప్పు కళాకారులందరికీ సాంస్కృతి శాఖ నుండి ఐడి కార్డులు మంజూరు చేయాలి. డప్పు కళాకారులకు ప్రతి గ్రామ సచివాలయంలో దండోరా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. డప్పు కళాకారులకు ప్రతి హిందూ దేవాలయాలలో దండోరా ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలి. ప్రతి డప్పు కళాకారునికి ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రెండు లక్షల



రూపాయలు రుణము మంజూరు చెయ్యాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి శిఖా తిమోతి. అచ్చంపేట మండల కార్యదర్శి తాళ్లూరి సైదులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర --స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ప్రజలతో పాటు పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే






**ది 16 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా, బాపట్ల పట్టణంలోని 19వ వార్డు మార్కెట్ బజారులో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్వయంగా చెత్త ఊడ్చి మరియు తొలగించి స్థానికుల్లో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గాన్ని పచ్చదనం, పరిశుభ్రతలో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. మార్కెట్ బజారు వంటి వ్యాపార ప్రాంతాల్లో చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా, మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని వ్యాపారస్తులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ రహిత బాపట్ల కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు, నిరంతర పారిశుధ్య పనుల పర్యవేక్షణకు మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ కార్యక్రమమూ విజయవంతం కాదు. 'స్వచ్ఛ ఆంధ్ర' కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది మన ఇంటి బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, స్థానిక 19వ వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేడు మరియు రేపు రేషన్ పంపిణీ : డిటీ ఫణి కుమార్

**ది 16 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల పట్టణ మండల పరిధిలోని రేషన్ కార్డుదారులు ఈ నెల కోటా నిత్యావసర సరుకులను శనివారం మరియు ఆదివారం (16 మరియు 17వ తేదీలు) కూడా పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు డి టి ఫణికుమార్ తెలిపారు. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీతో రేషన్ పంపిణీ గడువు ముగుస్తుందని, అయితే లబ్ధిదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ?చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసే నిత్యావసరాలను శనివారం కూడా లబ్ధిదారులకు అందుబాటులో ఉంచుతామన్నారు. కార్డుదారులు ఎవరైనా ఇంకా సరుకులు తీసుకోని పక్షంలో, ఈ అదనపు గడువును ఉపయోగించుకుని తమ కోటాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ : ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి



**ది 16 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల పట్టణ కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఒక భారీ ర్యాలీని నిర్వహించారు. స్థానిక బాపట్ల మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జెండా ఊపి ర్యాలీని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. దోమల వల్ల వ్యాపించే ఇటువంటి ప్రమాదకరమైన వ్యాధులను అరికట్టడానికి మున్సిపల్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని, అయితే ప్రజల సహకారం లేనిదే పూర్తిస్థాయి నిర్మూలన సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి. వందన మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని అడ్డుకోవడానికి ఇళ్లలో మరియు బయట తీసుకోవలసిన పలు జాగ్రత్తలను శాస్త్రీయంగా వివరించారు. నిల్వ ఉన్న శుభ్రమైన నీటిలోనే డెంగ్యూ దోమలు (ఎడిస్ ఈజిప్టి) గుడ్లు పెడతాయని, కాబట్టి ఇళ్లలోని నీటి నిల్వలపై తప్పనిసరిగా మూతలు వేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం 'డ్రై డే' గా పాటించి, నీటి తొట్టెలను పూర్తిగా ఖాళీ చేసి, ఆరబెట్టిన తర్వాతే మరల నింపుకోవాలని అన్నారు. ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషనర్లు, ఫ్లవర్ వాజులు, అలాగే జంతువులు, పక్షుల కోసం ఉంచే తొట్టెల్లోని నీటిని కనీసం మూడు రోజులకు ఒకసారి మార్చాలని స్పష్టం చేశారు. కుళాయిల వద్ద నీరు నిల్వకుండా చూడాలని, ఓవర్ హెడ్ ట్యాంకులపై దోమలు జొరబడకుండా గట్టిగా మూతలు పెట్టాలని, దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలకు, తలుపులకు జాలీలు (మెష్‌లు) బిగించుకోవాలని కోరారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్య శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా స్వయం అవగాహనతో మురుగు కాల్వల్లో చెత్తాచెదారం వేయడం మానాలని కోరారు. మురుగు నీరు సజావుగా సాగిపోయేలా చూసుకుంటే డెంగ్యూ వ్యాధిని సమూలంగా నివారించవచ్చని తెలిపారు. తమ సంస్థ తరఫున పట్టణంలోని పలు మురికివాడల్లో (స్లమ్ ఏరియాల్లో) ప్రజలకు నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఇళ్లలోని తడి, పొడి చెత్తను రోడ్లపై లేదా ఖాళీ స్థలాల్లో వేయకుండా, మున్సిపల్ డస్ట్‌బిన్లలోనే వేసి దోమల నివారణ చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ భారీ అవగాహన ర్యాలీలో హెల్త్ సూపర్వైజర్లు జె. రాంబాబు, పి. సుధారాణి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్, ట్రెజరర్ సిహెచ్ కేశవులు, జాయింట్ సెక్రెటరీ ఎం. సూరిబాబులతో పాటు పెద్ద సంఖ్యలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని డెంగ్యూ నివారణ స్లోగన్లు ఇస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు.

## కేతావత్ రామోజీ నాయక్ ను పరామర్శించిన యాగంటి మల్లికార్జునరావు



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్య.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం, రాజానగర్ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రామోజీ నాయక్ పలు అనారోగ్య సమస్యలతో వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ యాగంటి మల్లికార్జున రావు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలి అని తెలియజేశారు. టీడీపీ పార్టీ మేము మీకు అన్నివేళల అండగా ఉంటాము అని వారికి తెలియజేశారు. వారు వెంట రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ మేకల దాసు,దుర్గి మండల నాయకులు నారయ్య,తిక్కాకొండలు,దుర్భాగులు ప్రసాద్ రావు మరియు గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రూ 85 లక్షలతో ఆధునిక వసతుల తో చీరాలలో నూతన రూపం దిద్దుకున్న ప్రభుత్వ పాఠశాలలు

**ది 16 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల జిల్లా, చీరాల మండలం లో పట్టణ మరియు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో చీరాల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు సరికొత్త రూపును సంతరించుకుంటున్నాయి. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, భద్రతా సదుపాయాలు మరియు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సుమారు రూ. 85 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐఏఎస్ పర్యవేక్షణలో ఈపురు పాలెం, పందిళ్లపల్లి తదితర ప్రభుత్వ పాఠశాలల్లో ప్లే ఫీల్డ్స్, రేన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, కిచెన్ గార్డెన్ ఫెన్సింగ్, బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కేజీబీవీ మరియు ఏపీ మోడల్ స్కూల్‌లలో మెజర్ రిపేర్లు నిర్వహించడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ గదులను ఆధునీకరించారు. డిజిటల్ విద్యకు అనుగుణంగా సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరుగుతోంది. బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. బిఐజిఎస్ పథకం ద్వారా తులసీనగర్, యానాది




కాలనీ ప్రాంతాల్లో బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మించారు. విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని మరింత పెంచుతున్నాయి. ఆధునిక హంగులతో ముస్తాబైన ఈ పాఠశాలలు చీరాల నియోజకవర్గ విద్యా రంగానికి కొత్త దిశను చూపిస్తున్నాయి.

## స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన





**చీరాల, మే 16 (క్రైమ్ కౌంటర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహించాలని ఆదేశించిన "స్వచ్ఛ్ ఆంధ్ర--స్వర్ణాంధ్ర" కార్యక్రమం చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు గ్రామ సచివాలయ కార్యదర్శి గౌస్య బేగం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని, ప్లాస్టిక్ నిషేధంలో తోటవారిపాలెం రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా నిలవాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలోని దుకాణాలను సందర్శించి అక్కడ వినియోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను పరిశీలించారు. ఇకపై ప్లాస్టిక్ కవర్లు, నిషేధిత వస్తువులు ఉపయోగించరాదని, మరోసారి తనిఖీల్లో అవి కనిపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పి. సుమ, కె. అనూష, పృథ్వి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, తోటవారిపాలెం తెలుగుదేశం అధ్యక్షులు బడిగింజల నాగరాజు, మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, హరిబాబు, నాగేశ్వరరావు, యెహోషువతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వేటపాలెంలో అవగాహన ర్యాలీ






**వేటపాలెం, మే 16( క్రైమ్ కౌంటర్):** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వేటపాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ టి. ప్రియాంక ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కొత్త కాలువ స్ట్రైట్ కట్ పరిధిలోని వినాయకపురం, పార్వతీపురం ప్రాంతాల వరకు సాగింది. ఈ సందర్భంగా ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. "యూనిటీ, యాక్ట్, ఎలిమినేట్" అనే 2026 థీమ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వ సిబ్బంది, ప్రజలు కలిసి పనిచేసి డెంగ్యూ వ్యాధిని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. డెంగ్యూ వ్యాధిని వ్యాపింపజేసే ఈడిస్ ఈజిప్టై దోమల పెరుగుదల విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడా నీరు నిల్వ ఉ ఒడకుండా చూసుకోవడం, దోమల నివారణ మందులను వినియోగించడం వంటి అంశాలపై ప్రజలను అప్రమత్తం చేశారు. ర్యాలీ అనంతరం డెంగ్యూ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ దయామని, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, మార్తమ్మ, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సుధాకర్, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో సీఐ చిన్నమల్లయ్యకు హైకోర్టు షాక్

**మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అత్యాచారం ఆరోపణలతో నమోదైన కేసులో సీఐ చిన్నమల్లయ్యకు హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. పిటిషనర్ కుమారుడు శివశంకర్, బాధితురాలికి ఫోన్ చేసి బెదిరించినట్లు, ఫోన్‌కు మెసేజ్‌లు పంపించినట్లు ఆధారాలను ప్రాసిక్యూషన్ కోర్టు ముందు ఉంచిందని గుర్తు చేసింది. పిటిషనర్ తన అధికారాన్ని ఉపయోగించి దర్యాప్తులో జోక్యం చేసుకోవడంతో పాటు బాధితురాలిని ప్రభావితం, ఒత్తిడి చేసే అవకాశం ఉందని అభిప్రాయపడింది. కోర్టు ముందున్న వివరాలు, ఆరోపణల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని, ముందస్తు బెయిల్ పొందేందుకు పిటిషనర్ అర్హుడు కాదని భావిస్తున్నామని పేర్కొంది. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జస్టిస్ మెడమల్లి బాలాజీ ఉత్తర్వులు ఇచ్చారు. అత్యాచారం చేశారంటూ తనపై పల్నాడు జిల్లా, వినుకొండ మండలం, బ్రాహ్మణపల్లికి చెందిన ధనలక్ష్మి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వినుకొండ పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సీఐ చిన్న మల్లయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.



# చినగంజాం బీచ్ లను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

## "స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో ప్రజలతో పాల్గొన్న కలెక్టర్

## - చినగంజాం మండలం ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి.

## - జూన్ 1 నుండి బీచ్ ల నందు పూర్తిగా ప్లాస్టిక్ వాడకం నిషేధం.






**ది 16 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** చినగంజాం మండల పరిధిలో ఉన్న బీచ్ లను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం జిల్లాలో స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో బాగంగా శనివారం చిన గంజాం మండలం, గొనసపూడి గ్రామం నందు నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన గంజాం మండల పరిధిలో ఉన్న బీచ్ లను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నగంజాం మండల పరిధిలో ఉన్న బీచ్లను మరడవులను బ్యాక్ వాటర్ ప్రాంతాలను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక యువతతో కలిసి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సూర్యలంక, చీరాల బీచ్ తో పాటుగా చిన్నగంజాం మండలంలో పరిధిలో ఉన్న బీచ్ ల కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 900 కి మీ సముద్రం తీరా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. మత్స్య కారులు చేపల వేటతో వారి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న మోటుపల్లి నందు ఉన్న పురాతన మైన ఆలయం, మరియు మాడ అడవుల ప్రాంతాలలో ప్రవేటు సంస్థల ద్వారా బోటింగ్ ఏర్పాటు చేయడం కోసం ఈ ప్రాంతాలకు యన్ హెచ్ రోడ్డు నుండి 2 లేదా మూడు రోడ్లు అనుసందానం చేస్తే అటు తమిళనాడు, నెల్లూరు ప్రాంతాల నుండి బీచ్లకు ఎక్కువ మంది పర్యాటకుల రావడం జరుగుతుందన్నారు. ఈ మండల పరిధిలోని పర్యాటక రంగాన్ని ఒక మంచి సంపదగా సృష్టించుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తో ఈ అంశానికి సంబంధించి మాట్లాడడం జరిగిందని ఆయన కూడా అంగీకరించి మీరు వెళ్లి పరిశీలించాలని చెప్పడం జరిగిందని తెలిపారు. జూన్ 1 నుండి పూర్తిగా బీచ్ ల నందు ప్లాస్టిక్ నిషేధించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు క్లాత్ బ్యాగ్ లు తయ్యారు చేసుకొని అమ్ముకోవడం తో ఆదాయం వస్తోందని తెలిపారు, స్వయం సహాయక సంఘాల మహిళల కు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించే విధంగా మీ గ్రామంలోని ఉన్న వాడిన పాత చీరలను కొనుగోలు చేసి వాటితో క్లాత్ బ్యాగ్ తయారు చేసుకోవడం వల్ల వారం చివర్లో బీచ్ లకు సుమారు 10 వేల నుండి 15 వేల మంది పర్యాటకులు రావడం జరుగుతుందని అందులో వేయి మంది ఈ క్లాత్ బ్యాగులు కొనుగోలు చేయడం వల్ల మంచి ఆదాయం వస్తుందన్నారు. ఈరోజు ఈ గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ గ్రామంలో సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడం గ్రామాన్ని ప్రసాదం పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పి 4 భాగంగా గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసుకున్న ప్రజాప్రతినిధులకు గ్రామస్తులకు మార్గదర్శకులు ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియచేశారు. అంతకుముందు స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జలధార - జలహారతి కార్యక్రమంలో గొనసపూడి గ్రామంలోని మంచినీటి చెరువు గట్టుపై జిల్లా కలెక్టర్ కొబ్బరి ముక్కలను నాటడం జరిగింది. అనంతరం స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర జలధార జలహారతికి సంబంధించి గుణసపూడి గ్రామంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీని ప్రారంభించి మానవహారం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రత పై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అద్వర్యం జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశం నందు డిఆర్డిఏ శస్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి డ్వాక్రా మహిళల తయారుచేసిన ఊరగాయ పచ్చలను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేసి డ్వాక్రా సంఘాల మహిళలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు బ్యాంకు లింక్ ద్వారా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి, ఎస్ డి సి, మరియు చీరాల ఇంచార్జి ఆర్ డి ఓ.లవన్న, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా పి డి లు విజయలక్ష్మి, బి.సింగయ్య, ఆనంద్ పల్, డి పి ఓ.యల్.ప్రభాకర్ రావు, డి యం ఓ హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ, డి సి హెచ్ ఎస్.డాక్టర్ పద్మావతి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, మార్క్ పేడ్ డి యం కారుణశ్రీ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ.ఆనంతరాజు, తహశీల్దార్, యం పి డి ఓ, గ్రామస్తులు వీరయ్య చౌదరి, వెంకటరావు, నారాయణ రావు గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి ఎమ్మెల్యే ప్రవీణ్






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం ఎనికపాడులో నిర్వహించిన స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా చీపురు పట్టి గ్రామ రోడ్లను ఊడ్చి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మన పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. పరిశుభ్రత వల్ల వ్యాధులు దూరంగా ఉంటాయని, ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే అలవాటు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధికి, ప్రజల ఆరోగ్యానికి ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నరుకులపాడు సొసైటీ చైర్ పర్సన్, అమరావతి మండల సీనియర్ నాయకులు భాష్యం జగదీష్, అమరావతి మండల అధ్యక్షులు మంచినేని రాజా, ఎనికపాడు నాయకులు అమర్ , అమరావతి ఎంపీడీవో టీ. పార్వతి మహిళలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభలకు శ్రీనివాస్ రెడ్డి మాస్టర్ కు ఆహ్వానం

**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాస్టారికి ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం. జూన్ 6,7 తారీఖులలో రాజమహేంద్రవరం నగరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో, అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలలో పాల్గొనడానికి పల్నాడు జిల్లా,పెదకూరపాడు మండలం,75త్యాళ్లూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డికి ఆహ్వానం అందింది. శ్రీనివాసరెడ్డి ఎన్నో సంవత్సరాలుగా,రచయితగా, కవిగా,వ్యాసకర్తగా తెలుగు సాహిత్య రంగంలో కృషి చేస్తున్నారు. తెలుగు వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రతిష్ఠాత్మకంగా చాటిచెప్పాలనే మహత్తర సంకల్పంతో ఈ తెలుగు మహాసభలు నిర్వహించ బడుతున్నాయి. ఈ మహాసభలకు దేశ విదేశాల నుండి ప్రముఖ కవులు, రచయితలు,సాహితీవేత్తలు, కళాకారులు, భాషాభిమానులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య,పల్నాడు జిల్లా ఫ్యాప్టో కో చైర్మన్ టి.చంద్రయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జీవి.హనుమంత రావు, గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు, భాషాభిమానులు అభినందించారు.




# విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన చేసిన గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి -ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**(క్రైమ్ కౌంటర్ )(నాయక్) (బెల్లంకొండ)** శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాలమేరకు బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో రూ.3,50,00,000 లక్షలతో 33/11 కేవీ విద్యుత్విద్యుత్ ఉపకేంద్రం సాంక్షన్ చేయించి శుక్రవారం గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ రాంబట్లు(నరసరావుపేట) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసరావు. బెల్లంకొండ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వెంకటరమణ నాయక్ బెల్లంకొండమండల విద్యుత్ సిబ్బంది. మండల పార్టీ అధ్యక్షులు అక్కల వెంకటరామిరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు, నందరాజుపాలెం సొసైటీ చైర్మన్ ఓర్సు ఆనంద్ కొల్లూరు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ ఆసుల జగన్ శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# యువత ఆరోగ్యం మరియు భవిష్యత్తు దృష్ట్యా వారి జీవిత క్షేమం న ధ్యానం





**గంజాయి రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం**

**జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్ యొక్క ఆదేశాలు మరియు ఆశయాలు**

- జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి విక్రయాలు, వినియోగం, రవాణా పై ఉక్కు పాదం మోపుతున్న జిల్లా పోలీస్ అధికారులు.
- చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో 6.940 కిలోల గంజాయి సీజ్, కేరళకు చెందిన పాత నేరస్థుడి అరెస్ట్.
- గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుంది.
- గంజాయి ఇతర మత్తుపదార్థాలకు బానిసలవుతున్న వారిలో యువతే ఎక్కువ. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
- జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 647 ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాం
- గడిచిన 4 నెలల కాలంలో 9 కేసులలో 53 మందిని అరెస్ట్ చేసి, 273 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగింది.
- జిల్లాలో ఎవరైనా గంజాయి, అలాగే ఈ తరహా మత్తు పదార్థాలను , విక్రయించినా, సేవించినా, రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

**ది 16 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మే 15న శుక్రవారం స్థానిక, జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు రైళ్లలో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న కేరళ రాష్ట్రానికి చెందిన సుహైబ్ రెహమాన్ (30) అనే వ్యక్తిని చాకచక్యంగా అరెస్ట్ చేయడం జరిగింది. అతడిపై చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబరు యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

చిన్నగంజాం ఎస్.ఐ రమేష్, వారి సిబ్బందితో ముద్దాయిని అదుపులోకి తీసుకొని విచారించగా ఒడిస్సాలోని రాయ్ గడ్ లో ఒక గుర్తుతెలియని వ్యక్తి వద్ద రూ. 30,000/- లకు 6.940 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, తన ట్రావెల్ బ్యాగ్‌లో దాచుకుని రైలులో కేరళకు తరలిస్తున్నట్లు గుర్తించారు. ముద్దాయి గతంలో సైతం గంజాయి అక్రమరవాణా విక్రయాలకు పాల్పడినట్లు, ఇతడిపై గతంలో కేరళలోని హోస్దుర్గ్ పోలీస్ స్టేషన్‌లో నాలుగు గంజాయి కేసులు, ఒక దాడి కేసు నమోదై ఉన్నాయని గుర్తించడం జరిగింది. శనివారం చిన్నగంజాం పోలీస్ స్టేషన్ లో ఇంకొల్లు సర్కిల్ సిఐ ఎం.రామానాయక్, చిన్నగంజాం ఎస్.ఐ రమేష్ లు ముద్దాయి అరెస్ట్ గురించి వివరాలను వెల్లడించి, న్యాయస్థానం ఆదేశాలతో రిమాండ్ కు తరలించారు.

ఈ సందర్భంగా బాపట్ల జిల్లాలో గంజాయి, ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణా, విక్రయాల నెట్‌వర్క్‌ను పూర్తిగా అణచివేసేందుకు పోలీసు శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. యువత, విద్యార్థుల భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న మత్తు సంస్కృతిపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ఇందులో భాగంగా పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి గతంలో నేరాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచామన్నారు.

ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా, విక్రయాలపై జరిపిన మెరుపు దాడులలో మొత్తం 9 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులకు సంబంధించి అంతరాష్ట్ర ముఠాలతో లింకులు ఉన్న 53 మంది నిందితులను అత్యంత చాకచక్యంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. నిందితుల వద్ద నుండి షుమారు 273 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. గంజాయి అక్రమ రవాణాకు రైల్వే మార్గాలను ప్రధానంగా వాడుకుంటున్నారనే పక్కా సమాచారంతో, జిల్లా పరిధిలోని అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో, రైళ్లలో ప్రత్యేక బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల ద్వారా 29.5 కేజీల గంజాయిని రికవరీ చేయడంతో పాటు, యువతను సులువుగా ఆకర్షించేందుకు సరఫరా చేస్తున్న 70 గంజాయి చాక్లెట్లను సైతం స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్' పేరిట ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా విద్యాసంస్థల ఆవరణలు, పరిసర ప్రాంతాలలో చట్టవిరుద్ధంగా పొగాకు ఉత్పత్తులు, ఇతర నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు చేసి, నిబంధనలు ఉల్లంఘించిన 1,725 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. దీనితో పాటు జిల్లాలో 29 దఫాలుగా భారీ ఎత్తున 'కార్డెన్ అండ్ సెర్చ్' నిర్వహించామన్నారు. మత్తుపదార్థాల నిర్మూలన కేవలం అరెస్టులు, కేసులతోనే సాధ్యం కాదని, సమాజంలో ముఖ్యంగా యువతలో మార్పు రావాలని ఆకాంక్షించారు. గంజాయి, ఇతర డ్రగ్స్ అలవాటు చేసుకోవడం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను, వాటి వల్ల కుటుంబాలు ఎలా రోడ్డున పడతాయనే విషయాలను విద్యార్థులకు వివరించేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 647 ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి విక్రయించినా, లేదా ఇతర ప్రాంతాల నుండి రవాణా చేసినా, కలిగి ఉన్న చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నియంత్రించవచ్చు అని క్రోసూరు మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శన, ప్రతిజ్ఞ కార్యక్రమం, డెంగ్యూ వ్యాధిపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పై విధంగా అన్నారు డెంగ్యూ లక్షణాలు, డెంగ్యూ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర (సాసా) కార్యక్రమం సందర్భంగా ప్లాస్టిక్ నివారణ పట్ల దృష్టి సారించాలన్నారు గుడ్డ సంచులు వినియోగం పెరగాలన్నారు వంటనూనె వినియోగం తగ్గించాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది అందరికీ ఆరోగ్యం-అందరి బాధ్యత, పారిశుద్ధ్య నిర్మూలనే -దోమల నివారణకు మార్గం, అరికడదాం అరికడదాం -దోమల వ్యాప్తిని అరికడదాం అంటూ నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ ఫార్మసిస్ట్ ఫాతిమా స్టాఫ్ నర్స్ అంజమ్మ మగ ఆరోగ్య కార్యకర్తలు ప్రేమ రాజ్ ప్రహ్లాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ హిత జీవనశైలికి ప్రజలు అలవాటు పడాలి- పల్నాడు ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహ.



**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ):** ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హిత జీవనశైలిని అలవాటు చేసుకోవాలని ఇన్ఛార్జ్ కలెక్టర్ సంజన సింహ ప్రజలకు పిలుపునిచ్చారు. "ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్" థీమ్‌తో నరసరావుపేటలో శనివారం నిర్వహించిన సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వారు ప్లాస్టిక్ వాడకాన్ని నిరుత్సాహపరిచే నినాదాలు చేశారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి భూమి,నీరు,గాలి దెబ్బతింటున్నాయని సంజన సింహ తెలిపారు. ప్రజలు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా వస్త్ర సంచులు,పర్యావరణ హిత వస్తువులను ఉపయోగించాలని సూచించారు. పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, కార్యక్రమంలో భాగంగా ఆమె స్వయంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు రెవిన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా కబాడీ విజేతలకు బహుమతులు అందజేసిన వెన్నా సాంబశివారెడ్డి

**మహిళ కబడ్డీ జట్టుకు ప్రథమ బహుమతి అందజేసిన గుంజా గంగారావు**


**హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన ఈవో సనిమెల్ల కోటిరెడ్డి దేవస్థాన కమిటీ చైర్మన్ ఆసుల జగన్**



**(బెల్లంకొండ.. )(క్రైమ్ కౌంటర్ )(నాయక్)** బెల్లంకొండ మండలం గంగిరెడ్డిపాలెం శివార్ నందు బెల్లంకొండ క్రాస్ రోడ్డు వద్ద వేంచేసి ఉన్న శ్రీ కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి 66వ జయంతి వేడుకలు ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహించడం జరిగింది స్వామివారికి ఐదు రోజులు పండ్లు పూలతోటి వివిధ రకాల అభిషేక అర్చన పూజ కార్యక్రమలు దేవస్థాన ప్రధాన అర్చకులు బొర్రా వెంకట అనంతచార్యులు నిర్వహించడం జరిగింది వేలాది వేలాది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు జయంతి సందర్భంగా మూడు రోజుల నుండి జరుగుతున్న పోటీలలో చివరి రోజు కబాడీ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ పోటీలో ఆంధ్ర తెలంగాణ నుండి పురుషుల మహిళలు టీములు హోరాహోరీగా తలపడ్డాయి చివరిగా ఫైనల్స్ లో పురుషుల విభాగంలో పల్నాడు

వర్సెస్ గుంటూరు స్కై టీం తలపడగా పల్నాడు టీం విజయం సాధించింది అలాగే మహిళల విభాగంలో పల్నాడు వర్సెస్ విజయనగరం తలపడగా విజయనగరం టీం విజయం సాధించింది గెలుపొందిన టీమ్లకు గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి బెల్లంకొండ దేవాదాయ సమితి ఈవో సనిమెల్ల కోటిరెడ్డి కొల్లూరు ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ ఆసుల జగన్ స్పాన్సర్ల చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేశారు మహిళల జట్టు కబాడీ విజేతలకు పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు చేతుల మీదగా మొదటి బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటరామిరెడ్డి వజ్ర నరసింహ ట్రస్ట్ చైర్మన్ నర్సింహారెడ్డి నందిరాజుపాలెం సొసైటీ చైర్మన్ ఓర్సు ఆనంద్ కిచ్చారెడ్డి మేళం భాస్కరరావు మేళం శ్రీరామ్ మూర్తి నాయకులు ఆలయ సిబ్బంది క్రీడాకారులు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కబాడీ విజేతలకు బహుమతులు అందించిన గంగారావు



**: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** మహిళ కబడ్డీ జట్టుకు ప్రథమ బహుమతి అందజేసిన పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజా గంగారావు. బెల్లంకొండ మండలం గంగిరెడ్డిపాలెంశివార్ నందు బెల్లంకొండ క్రాస్ రోడ్డు వద్ద వేంచేసి ఉన్న శ్రీ కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి 66వ జయంతి వేడుకలు ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కబాడీ పోటీల్లో విజేతలకు గంగారావు బహుమతులు అందజేశారు.

## దివ్యాంగులకు ట్రైసికిల్స్ అందించిన ఎమ్మెల్యే తెనాలి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం** : గుంటూరు జిల్లా తుళ్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో దాత జొన్నలగడ్డ కిరణ్ సహకారంతో 30 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ ను శనివారం తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెనాలి దాత జోనల్ గడ్డ కిరణ్ ను ఎమ్మెల్యే అభినందించారు కిరణ్ హృదయం మంచిదని తెలియజేశారు . ప్రతి ఒక్కరూ సమాజంలో పేదవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.ఆశీర్వాదం పాల్ ను ఘనంగా సత్కరించిన మాజీ పిపి గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి జి.ఎం.కె. గాంధీ.)**– నరసరావుపేట పట్టణంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా విశిష్ట సేవలందించిన ఆర్. ఆశీర్వాదం పాల్ ను నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు మాజీ పిపి,మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు,సీనియర్ న్యాయవాది గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆర్.ఆశీర్వాదం పాల్ జడ్జి గా అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డాక్టర్ గోదా రమేష్ కుమార్,చేపూరి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానము



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,** మండలంలోనీ కే రాజుపాలెంలోవేంచేసియున్న సాయిబాబా మందిరం రామ్ రతన్ జి. 7 వ వర్ధంతి కార్యక్రమాలు శనివారం దిగ్విజయంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సాయినాథ భక్తులు ఉదయం అభిషేకాలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రివ మానుగుంట మహీధర్ రెడ్డి రామ్ రతన్ జి గురువుకుపూల మాలనువేశారు .ఈ కార్యక్రమంలో. సాయినాథ భక్తులు. రామ్ రతన్ జి భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత ఎమ్మెల్యే తెనాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జిల్లా తుళ్లూరు గ్రామంలో స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా శ్రమదానం నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంచడంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అయ్యన్న చెరువు కాలనీలోని ఇళ్లను సందర్శించి ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ఫాబ్రిక్, పేపర్, వుడ్ తో తయారుచేసిన సంచులను వాడాలని దుకాణదారులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రతా లోపాలతో బిక్కుబిక్కుమంటున్న నరసరావుపేట బస్టాండ్.

### భయాందోళనలో ప్రయాణికులు.




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ):** నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న భద్రతా లోపాలు రోజురోజుకు ప్రయాణికుల్లో ఆందోళన పెంచుతున్నాయి. జిల్లాలో ప్రధాన రవాణా కేంద్రంగా ఉన్న నరసరావుపేట బస్టాండ్ లో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ కనీస భద్రతా చర్యలు సక్రమంగా లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో బస్టాండ్ పరిసరాల్లో సరైన వెలుతురు లేకపోవడంతో చీకటి వాతావరణం నెలకొంటోంది. దీంతో మహిళలు, విద్యార్థులు,వృద్ధులు భయాందోళనలకు గురవుతున్నారు.

బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కొన్ని సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, మరికొన్ని ప్రాంతాల్లో అసలు కెమెరాలే లేకపోవడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల సంచారం పెరుగుతోందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో మద్యం సేవించిన వ్యక్తులు తిరుగుతున్నారని, ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. భద్రతా సిబ్బంది తగిన సంఖ్యలో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందడం కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల బస్టాండ్ లో చోటుచేసుకున్న కొన్ని సంఘటనల తర్వాత ప్రజల్లో మరింత భయం పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణించే మహిళలు, చిన్నారులతో ప్రయాణించే కుటుంబాలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాయి. బస్టాండ్ లో రాత్రి సమయంలో పోలీసు పహారా పెంచాలని, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని,అన్ని ప్లాట్‌ఫామ్ ల వద్ద ఆధునిక సీసీ కెమెరాలు అమర్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా భద్రతా సిబ్బందిని పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా పంచసూత్రాల దిశగా నరసరావుపేట అడుగులు.

### షాపుల ముందు చెత్త వేస్తే కఠిన చర్యలు:



**క్రైమ్ కౌంటర్:నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ) --** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నరసరావుపేటను పూర్తిస్థాయి ప్లాస్టిక్ రహిత,పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వచ్ఛ ఆంధ్ర మిషన్‌లో భాగంగా శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు,మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన పాల్గొని ప్రజలకు ప్లాస్టిక్ రహిత జీవనశైలిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా "ప్లాస్టిక్ రహిత జీవనానికి పంచసూత్రాలు"అనే బ్యానర్‌ను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు జూట్,గుడ్డ సంచుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని,ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా రాగి లేదా స్టీల్ బాటిళ్లు వాడాలని సూచించారు. హోటళ్లలో గాజు,స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ స్ట్రాలు, పూలదండలు, డిస్పోజబుల్ గ్లాసులు పూర్తిగా నిషేధించాలని పిలుపునిచ్చారు. వివాహ విందుల్లో కూడా స్టీల్,మట్టి పాత్రలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజలు,వ్యాపారులు, యువత కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొని నరసరావుపేటను ఆదర్శ పురపాలక సంఘంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మరోసారి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఘనత



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ పార్క్‌లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు దక్కించుకున్న ఏఐవిద్యార్థినులు.కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల మరోసారి తన అకాడెమిక్ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకుంది. కళాశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన 2వ సంవత్సరం విద్యార్థినులు సాయిశ్రీ, హాసిని, మౌనికలు దేశంలో ప్రతిష్టాత్మక సాంకేతిక పరిశోధనా కేంద్రంగా పేరుగాంచిన ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ పార్క్ పరిధిలోని అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్వహిస్తున్న సమ్మర్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి ఎంపికయ్యారు.2026 మే 18 నుంచి ఆగస్టు 15 వరకు జరగనున్న ఈ ఇంటర్న్‌షిప్‌కు సంబంధించి సంస్థ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ వి. శివరామన్ అధికారిక ధృవీకరణ మెయిల్ పంపించారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ టి.వి.ఎల్.ఎన్. రావు సూచనతో ఈ అవకాశాలు విద్యార్థులకు లభించడం విశేషంగా నిలిచింది. ఈ ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థినులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్, ఇండస్ట్రీ ప్రాజెక్టులు వంటి అత్యాధునిక రంగాల్లో ప్రత్యక్ష శిక్షణ పొందనున్నారు. జాతీయ స్థాయి పరిశోధనా వాతావరణంలో ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించే అరుదైన అవకాశం దక్కడం పట్ల కళాశాల వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధనే కాకుండా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, రీసెర్చ్ అవగాహన, డిజిటల్ టెక్నాలజీలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాము. అందుకే మా విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో అవకాశాలు సాధిస్తున్నారు" అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాలలో ఏఐ, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, డిజిటల్ టెక్నాలజీస్ వంటి భవిష్యత్ సాంకేతిక రంగాలపై ప్రత్యేక ల్యాబ్‌లు, ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ట్రైనింగ్, సీ.ఆర్.టి. కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను గ్లోబల్ కెరీర్ అవకాశాలకు సిద్ధం చేయడమే కళాశాల లక్ష్యమన్నారు.ఇప్పటికే పలువురు విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థలు, ప్రముఖ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్‌లు ప్లేస్‌మెంట్ అవకాశాలు పొందడం కళాశాల ప్రత్యేకతగా నిలిచిందని ఆర్ అండ్ డీ డీన్ డాక్టర్ ముప్పా లక్ష్మణరావు తెలిపారు.విద్యార్థినుల ఈ విజయంపై వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు అభినందనలను తెలియజేశారు.

# స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పల్నాడు పోలీసుల శ్రమదానం.

## ప్రజలు కూడా భాగస్వాములు కావాలి - ఎస్పీ.బి.కృష్ణారావు.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ)**-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా పోలీసులు సేవా స్ఫూర్తిని చాటారు. జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఘనంగా నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా శ్రమదానం చేసి పోలీస్ స్టేషన్లు,కార్యాలయ ఆవరణలు,పరేడ్ గ్రౌండ్లు మరియు పరిసర ప్రాంతాలను పూర్తిగా పరిశుభ్రం చేశారు.చెత్తను తొలగించడం,పిచ్చి మొక్కలను నిర్మూలించడం, కాలువలు శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరచేందుకు కృషి చేశారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అత్యంత అవసరమని ఎస్పీ బి.కృష్ణారావు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్నచిన్న మార్పులతోనే




సమాజంలో పెద్ద మార్పు తీసుకురావచ్చని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు కేవలం చట్ట పరిరక్షణకే కాకుండా సామాజిక బాధ్యతల పట్ల కూడా కట్టుబడి ఉన్నారని మరోసారి స్పష్టమైంది.ప్రజలు కూడా స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# విశ్రాంత జిల్లా జడ్జి ఎన్ వీ ఎస్ తల్పసాయి పూజలు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో విశ్రాంత జిల్లా జడ్జి ఎన్.వి.ఎస్. తల్పసాయి శనివారం భక్తిశ్రద్ధలతో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ వాతావరణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, వేదఘోషల నడుమ స్వామివారికి విశేష ఆరాధనలునిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీ తల్పసాయికి వేదఆశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఎన్.వి.ఎస్. తల్పసాయికుదేవస్థానం ధర్మకర్తల మండలి తరపున ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సి.వి. రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్, ఆలూరు కుమార్ ఆత్రేయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్. తల్పసాయి మాట్లాడుతూ, శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా శ్రీగిరి గో క్షేత్రం సేవా, శ్రీగిరి చిన్మయ బాల విహారం బాల వికాసం ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధి, భద్రత, సేవా కార్యక్రమాల విస్తరణకు సంబంధించి అవసరమైన పలు సూచనలు, సలహాలను కూడా ఆయన నిర్వాహకులకు అందించారు. భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తూ, ధార్మిక సేవలను విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని సూచించారు.

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి,**ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిపోలో గ్యారేజీ గేటు వద్ద విద్యుత్ బస్సులు కోసం ఆర్టీసీ డిపోలను ఖాళీ చేయించే అంశం పై ధర్నా శనివారం జరిగింది.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై కొండలు మాట్లాడుతూ ఆర్టీసీలో అన్ని కేటగిరీలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని శ్రీ శక్తి పథకం విజయవంతం కోసం మూడు వేల కొత్త బస్సులు కొని ఆర్టీసీ కి అప్పజెప్పాలని చెప్పారు.అనంతరం పెండింగ్ లో ఉన్న డిఏ అరియర్స్ మరియు 12వ పిఆర్సి వెంటనే ప్రకటించాలని ఎలక్ట్రికల్ బస్సులు ఆర్టీసీ ద్వారా మాత్రమే నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం మహేష్ గ్యారేజ్ అధ్యక్షులు కార్యదర్శులు ఎం స్వామి మరియు సిసిఎస్ డెలిగెట్ నల్లూరి సుబ్బారావు పాల్గొన్నారు.



# ఎనికపాడు గ్రామంలో 85వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని చేపట్టామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని 84వ రోజు అమరావతి మండలం ఎనికపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు లింక్ రోడ్లు,సీసీ రోడ్లు,డ్రైన్ ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన నియోజకవర్గానికి ఇప్పటివరకు 200 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న లింక్ రోడ్లను నిర్మించడంతో పాటు డొంక రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, నరుకుల్లపాడు సొసైటీ చైర్పర్సన్ భాష్యం జగదీష్, వెనుకపాడు నాయకులు అమర్, మండల,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ హాల్ టికెట్లు విడుదల

**మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి పి.రంజిత్ బాషా శుక్రవారం తెలిపారు. మనమిత్ర వాట్సాప్ సేవల ద్వారా, ఏపీ ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లపై కళాశాల ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదని స్పష్టం చేశారు. మే 21 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.

# మద్యం మత్తులో సెల్ టవర్ ఎక్కిన యువకుడు..

## చాకచక్యంగా దింపిన పోలీసులు..

పట్టణంలోని తిరుమలగిరి కాలనీకి చెందిన (చెంచు) హనుమంతు 25. అనే యువకుడు ఎర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఉన్న సెల్ టవర్ ఎక్కి రెండు గంటల పాటు హల్చల్ చేశాడు. అక్కడే ఉండి విన్యాసాలు చేస్తూ పోలీసులను అగ్నిమాపక శాఖ సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేశాడు. అతని తాలూకు బంధువులు పోలీసులు అతనికి నచ్చజెప్పడంతో యువకుడు క్రిందకి దిగి వచ్చాడు. నీకు ఏమి కావాలి అని ఎస్సై దేవకుమార్ ఆ యువకుడిని అడుగుగా అతడు నాకు మద్యం కావాలి ఇప్పించండి సార్ అంటూ బదులిచ్చాడు. ఆ యువకుడు అప్పటికే అధికంగా మద్యం మత్తులో ఉండడంతో 108 వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ప్లాస్టిక్ రహిత కార్యక్రమం




**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,** పురపాలక సంఘం ప్లాస్టిక్ రహిత రాష్ట్రం కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కమిషనర్ కే. అనూష ఆధ్వర్యంలో రైతు బజారు లో కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణం గవర్నమెంట్ హాస్పటల్ వద్ద పెంచిన పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్సై గౌస్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగటం వల్ల ప్రజలపై భారాలు పడతయని వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ మున్వర్ సుల్తానా ,ఎస్కే మల్లికా ,ఎం పద్మ ,సిఐటియు పట్టణ అధ్యక్షులు జి రమేష , డి ఎం రాయుడు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ధన్యాసి మహేష్ బాబు, నరసింహ ,ఎస్కే షబ్బీర్ పాల్గొన్నారు.

# ఏఎంసీఏ.. 'అనంత' చరిత్రను మార్చేస్తుంది

**మే 16 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏఎంసీఏ.. అనంతపురానికి తమ రిటర్న్ గిఫ్ట్ అని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ ప్రాజెక్టు ఉమ్మడి అనంతపురం జిల్లా చరిత్రను మార్చబోతోందన్నారు. డిఫెన్స్ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు రానున్నాయని, వీటిని యువత అందిపుచ్చుకోవాలని పిలుపిచ్చారు. భగవాన్ సత్యసాయిబాబా నడచిన ఈ పవిత్ర భూమి దేశ రక్షణరంగానికి కొత్త శక్తి కేంద్రంగా మారుతోందన్నారు. 'యువగళం పాదయాత్ర నుంచి చూస్తున్నాను. ఉమ్మడి అనంతపురం జోషే వేరు.. ఈ జిల్లా ఎన్డీఏకి కంచుకోట. 14కి 14 సీట్లా క్లీన్‌స్వీప్ చేశాం. అందుకే ఇప్పుడు ఏఎంసీఏ రూపంలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తున్నాం. ఈ నేలకు సత్యసాయి ఆశీస్సులు ఉన్నాయి' అని అన్నారు.
నమో జోడీ వల్లే భారీ పెట్టుబడులు 'గూగుల్ డేటా సెంటర్ రూ.1.35 లక్షల కోట్లు.. ఆర్సెలార్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్లు.. ఇప్పుడు పుట్టపర్తిలో ఫైటర్ జెట్స్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయి. అమరావతి, పోలవరానికి నిధులు తెచ్చుకుంటున్నాం. విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖ రైల్వే జోన్ తెచ్చుకున్నాం. త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచ్ రాబోతోంది. ఇవన్నీ నమో జోడీ (నాయుడు, మోడీజీ) వల్లే..' అని లోకేశ్ అన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టు రాకతో ఈ ప్రాంత యువతకు ఇక్కడే పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు.ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, సీఎం చంద్రబాబు 75 ఏళ్ల కుర్రాళ్లు' అని లోకేశ్ చమత్కరించారు. 'ఆపరేషన్ సిందూర్ వెనుక అతిపెద్ద శక్తి, మన ఐరన్ మ్యాన్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్' అని కొనియాడారు. 'దేశమంతా నమో అంటే నరేంద్ర మోదీజీ.. ఏపీలో నమో అంటే నాయుడుజీ, మోదీ జీ. ఇది ఒక పవర్‌ఫుల్ కాంబినేషన్. మోదీజీ, రాజ్‌నాథ్‌సింగ్ జీ, మన నాయుడు గారికి ఒక కామన్ థింగ్ ఉంది. వీరంతా 75 ఏళ్ల కుర్రాళ్లు. ఈ ముగ్గురి స్పీడ్ తట్టుకోవడం ఎవరి వల్లా కాదు' అని తెలిపారు.ప్రతి పెద్ద ప్రాజెక్టు వెనుక ఒక కథ ఉంటుంది. ఏఎంసీఏ కథ కూడా 2025లో మొదలైంది. గత ఏడాది ఫిబ్రవరి 5న ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను కలిశాను. ఏఎంసీఏ ప్రాజెక్టును రాష్ట్రానికి ఇవ్వాలని అభ్యర్థించాను. మన పరిశ్రమల మంత్రి టీజీ భరత్ కూడా ఈ మిషన్‌ను నిరంతరం ముందుకు తీసుకెళ్లారు. ఏపీకి ఇంత మహత్తరప్రాజెక్టును ఇచ్చిన ప్రధాని మోదీ, రాజ్‌నాథ్‌సింగ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఇంతదూరం వచ్చి పంచ్ డైలాగ్ లేకపోతే ఎలా? వాళ్లది (వైసీపీ) ఫ్యాక్షన్ బ్యాక్‌గ్రౌండ్. మనది ఫైటర్ జెట్ బ్యాక్‌గ్రౌండ్. వాళ్లది కిడ్నాప్ బ్యాక్‌గ్రౌండ్. మనది కియా బ్యాక్‌గ్రౌండ్. అర్థమైందా రాజా..' అన్నారు.

# సినిమా



## . హీరో జయం రవి సంచలన నిర్ణయం..

తమిళ హీరో జయం రవి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు, తమిళ చిత్రపరిశ్రమలో మంచి ఫాలోయింగ్ ఉన్న హీరో. అయితే కొన్నాళ్లుగా సినిమాల గురించి కాకుండా వ్యక్తిగత విషయాలతో వార్తలలో నిలుస్తున్నారు. ముఖ్యంగా భార్య ఆర్తితో విడాకుల వివాదం.. మరోవైపు సింగర్ కెనీషా ఫ్రాన్సిస్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరగడం ఇండస్ట్రీలో హాట్ హాపిక్ అయ్యింది. విడాకులు కాకముందే గాయనితో తిరగడం.. ఇద్దరు కలిసి ఈవెంట్స్, ఆలయాలకు వెళ్లడంపై సోషల్ మీడియాలో తీవ్రస్థాయిలో ట్రోలింగ్ జరిగింది. మరోవైపు ఆర్తి సైతం నెట్టింట తీవ్ర విమర్శలు చేసింది. దాదాపు రెండేళ్లుగా జయం రవి విడాకుల వివాదం నడుస్తుంది. తన భార్యతో డివోర్స్ కావాలంటూ కోర్టుకెక్కాడు జయం రవి. అయితే తనను సంప్రదించకుండానే తన భర్త విడాకుల గురించి నిర్ణయం తీసుకున్నారని ఆర్తి ఒక ప్రకటన చేసింది.ఆ తర్వాత ఇద్దరు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకున్నారు. మరోవైపు గాయని కెనీషాతో జయం రవి సన్నిహితంగా ఉండడంతో ఇద్దరు రిలేషన్ షిప్ పై మరిన్ని వార్తలు వినిపించాయి. ఈ వార్త బయటకు వచ్చిన తర్వాత, రవి మోహన్ , కెనీషా ఇద్దరూ బహిరంగంగా ఎక్కువగా కనిపించడం గమనార్హం. అయితే కెనీషా నిన్న ఒక వీడియోను విడుదల చేస్తూ.. ఈ విషయం తనను చాలా ప్రభావితం చేసిందని, తాను చెన్నైని విడిచి వెళ్ళిపోతున్నానని, ఇకపై రవి మోహన్‌తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోబోనని చెప్పారు. ఆ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతుండగా, ఇప్పుడు నటుడు రవి మోహన్ విలేకరులతో జరిపిన సమావేశం కూడా ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. విలేకరులతో మాట్లాడిన రవి మోహన్ తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం వల్ల తానేమి దోషిని కాదని అన్నారు. తాను ఇన్నాళ్లు సహనం వహించానని, ఇకపై అలా ఉండబోనని అన్నారు. చాలా మంది తనను పంచ్ బ్యాగ్‌లా వాడుకున్నారని, విడాకులు వచ్చే వరకు తాను సినిమాల్లో నటించబోనని కూడా రవి మోహన్ అన్నారు." నాకు విడాకులు వచ్చే వరకు నేను నటించను. నేను 23 ఏళ్లుగా పగలూ రాత్రీ కష్టపడ్డాను. నా సినిమాల్లో 90 శాతం విజయం సాధించాయి. మా నాన్న, మా సోదరుడు నాలుగేళ్లపాటు పని చేయలేదు. నేను చిన్నప్పుడు మా కుటుంబం కోసం పనిచేశాను. నేను మా కుటుంబం కోసమే ఇక్కడ ఉన్నాను. నా పిల్లలకు నన్ను నేను కనపడనీయలేదు. నేను నా పిల్లలను ఎలా వదిలిపెట్టగలను? నేను వారి కోసమే బ్రతికాను. కానీ ఈ రోజు నన్ను నా పిల్లలను చూడనివ్వడం లేదు. నన్ను సంరక్షకులతో పాటు పాఠశాలకు కూడా పంపిస్తున్నారు. నేను ఆ జీవితం నుండి పారిపోయాను. ఈ రోజు నేను అద్దె ఇంట్లో ఉంటున్నాను. ఒక మహిళ నన్ను అర్థం చేసుకుంది. ఇప్పుడు వాళ్ళు ఆమెను (కెనిషాను) కూడా బయటకు గెంటేశారు. నా పిల్లల కోసం నేను నోరు మూసుకున్నాను. మా అమ్మానాన్నలు నా కాళ్ళ మీద పడి ఆ అమ్మాయిని వద్దని వేడుకున్నారు. కొంచెం ప్రేమ ఉండి ఉంటే నేను వచ్చేవాడినా? జీవితంలో నా సర్వస్వం ఇచ్చేశాను. నా వ్యక్తిగత జీవితాన్ని చక్కదిద్దుకున్నాక తిరిగి వస్తాను. అప్పటి వరకు నేను ఏమీ చేయను. " అని అన్నారు.



# కాకరకాయ గింజలు చెత్త కావు, ఆరోగ్య ఖజానా.

కాకరకాయ అనగానే చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది చేదు. దాని రుచి కారణంగానే పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా చాలా మంది దీనిని తినడానికి ఏమాత్రం ఇష్టపడరు. కానీ ఆరోగ్య నిపుణులు, వైద్యుల దృష్టిలో మాత్రం కాకరకాయను ఒక సర్వరోగ నివారిణి. మధుమేహాన్ని(ఱఖుఎవ్వం) అదుపులో ఉంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం వరకు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కాకరకాయ ఒక అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది.చాలా మంది గృహిణులు వంటగదిలో కాకరకాయను ముక్కలుగా కోసేటప్పుడు, దానిలోని గింజలను పనికిరాని చెత్తగా భావించి డస్ట్‌బిన్‌లో పారేస్తుంటారు. గింజలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని కొందరు అంటుంటే, మరికొందరు అవి కడుపునొప్పికి కారణమవుతాయని భయపడుతుంటారు. అయితే ఇందులో ఏది నిజం? మనం కాకరకాయ గింజలను తినవచ్చా? నిపుణులు ఈ విషయంపై ఏమంటున్నారో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.

ఏ గింజలు తినాలి? ఏవి తినకూడదు? మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే.. కాకరకాయ గింజలన్నీ ఒకేలా ఉండవు. మనం ఎంచుకునే కాకరకాయ రకం, దాని పక్వత (పండిన విధానం) బట్టి గింజల ప్రభావం ఉంటుంది. కాకరకాయ తాజాగా, లేతగా (పచ్చగా) ఉన్నప్పుడు దాని లోపల ఉండే గింజలు తెల్లగా మెత్తగా ఉంటాయి. ఇలాంటి లేత గింజలను కూరలో లేదా పులుసులో కలిపి ఉడికించుకుని తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. పైగా ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ, కాకరకాయ బాగా పండిపోయి, లోపలి గింజలు ఎర్రగా మారి, గట్టిపడినట్లయితే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదు. ఈ గట్టి గింజలు త్వరగా జీర్ణం కావు. ఇవి జీర్ణవ్యవస్థపై భారం పడేలా చేస్తాయి. కొంతమందిలో తీవ్రమైన కడుపు నొప్పి, ఉబ్బరం లేదా ఇతర జీర్ణకోశ సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి పండిన గింజలను పారేయడమే ఉత్తమం.

కాకరకాయ గింజల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: సాధ్యమైనంత వరకు మెత్తటి, లేత గింజలను ఎంచుకుని కూరతో పాటు తినడం వల్ల శరీరానికి అనేక పోషకాలు అందుతాయి.

పీచుపదార్థం : కాకరకాయ గింజలలో ఫైబర్ (పీచుపదార్థం) అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సులభతరం చేయడమే కాకుండా, మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. బరువు నియంత్రణ: ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కొద్దిగా తిన్నా కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీంతో అతిగా తినడాన్ని నివారించి బరువు తగ్గాలనుకునే వారికి ఇది బాగా సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి: ఈ గింజలు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. మధుమేహ నియంత్రణ:



కాకరకాయ మాదిరిగానే దీని గింజలలో కూడా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేసే కొన్ని అద్భుతమైన సమ్మేళనాలు ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో వాపులను తగ్గించడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి? కాకరకాయ గింజలు ఆరోగ్యకరమైనవే అయినప్పటికీ, అందరికీ ఇవి సరిపడవు. చిన్న పిల్లలు గర్భిణీలకు జీర్ణవ్యవస్థ చాలా సున్నితంగా ఉ ంటుంది. కాబట్టి వీరు కాకరకాయ గింజలను అధిక పరిమాణంలో తీసుకోకపోవడమే మంచిది. లేదంటే గ్యాస్ట్రిక్ లేదా ఉదర సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉ ంది. అలాగే, ముందుగానే అజీర్ణం, విరేచనాలు, లేదా ఇతర కడుపు సమస్యలతో బాధపడుతున్న వారు పండిన లేదా గట్టి విత్తనాలను పొరపాటున కూడా తినకూడదు. కాకరకాయ అలెర్జీ ఉన్నవారు లేదా మొదటిసారి తింటున్న వారు మితంగా తీసుకోవాలి. ఏదైనా వికారం లేదా కడుపులో నొప్పి అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం ఉ త్తమం.

గమనిక: ఈ వార్తలో అందించిన సమాచారం కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమే. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న నివేదికలు సాధారణ ఆరోగ్య సూచనల ఆధారంగా ఇది రూపొందించబడింది. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, ఆహారపు అలవాట్లలో కొత్త మార్పులు చేసుకునే ముందు తప్పనిసరిగా మీ వ్యక్తిగత వైద్యుడిని లేదా పోషకాహార నిపుణులను సంప్రదించాలి.

# హెల్తీగా ఉండాలంటే ఈ టిప్స్ పాటించాల్సిందే



సాంకేతిక విప్లవం పుణ్యమా అని ప్రస్తుతం ఇంట్లోనే ఉండి పని చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆఫీసు వాతావరణానికి దూరంగా, మనకు నచ్చిన చోట కూర్చుని పని చేసే వెసులుబాటు ఉన్నప్పటికీ, దీని వల్ల శారీరక శ్రమ తగ్గిపోతోంది. గంటల తరబడి ఒకే చోట కూర్చుని ఉండటం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ముఖ్యంగా బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు వర్క్ ఫ్రమ్ హోమ్ బాధితుల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. మారుతున్న ఈ జీవనశైలికి అనుగుణంగా మన డైట్‌లో మార్పులు చేసుకోవడం ఇప్పుడు అత్యంత ఆవశ్యకం.

ఆహార రహస్యాలు

మొదటిది 'అట్కిన్స్ డైట్'. దీనిని న్యూట్రిషన్ నిపుణుడు రాబర్ట్ అట్కిన్స్ రూపొందించారు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక గొప్ప మార్గం. ఇందులో ఏ ఆహార పదార్థాలు తీసుకోవాలో, ఏవి వద్దో స్పష్టమైన జాబితా ఉంటుంది. శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల కలిగే అనవసరపు ఆకలిని తగ్గించడానికి ఇది తోడ్పడుతుంది. ఇక రెండవది 'ఆయుర్వేద ఆహారం'. ప్రస్తుత కాలంలో పని ఒత్తిడి వల్ల చాలామంది బరువు పెరుగుతున్నారు. ఈ డైట్ కేవలం ఆహారంపైనే కాకుండా మానసిక స్థితిపై కూడా దృష్టి పెడుతుంది. శరీరంలోని ఎనర్జీలను బ్యాలెన్స్ చేస్తూ తీపి, పులుపు, వగరు వంటి షడ్రుచుల సమ్మేళనంతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం దీని ప్రత్యేకత.

వెజిటేరియన్ డైట్

మరో అద్భుతమైన మార్గం 'వెజిటేరియన్ డైట్'. శాఖాహారంలో ఉండే పీచు పదార్థం (ఫైబర్) జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గంటల తరబడి కూర్చుని ఉండటం వల్ల కలిగే మలబద్ధకం వంటి సమస్యలను ఇది నివారిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత పరిస్థితుల్లో శాఖాహారం తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతూనే బరువు అదుపులో ఉంటుంది. వీటితో పాటు పని మధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకుంటూ నీరు పుష్కలంగా తాగడం అలవాటు చేసుకోవాలి. ఆహార నియమాలు పాటిస్తూనే రోజూ కొంత సమయం శారీరక శ్రమకు కేటాయించడం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ లైఫ్ స్టైల్‌ను మరింత ఆరోగ్యకరంగా మార్చుకోవచ్చు.

# నా విలువేంటో నిరూపించుకోవాల్సిన అవసరం లేదు

భారత్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరగబోయే ఈ ఏకైక టెస్ట్ మ్యాచ్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పరిధిలోకి రాదు. అంతేకాకుండా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముగిసిన వెంటనే ఈ మ్యాచ్ ప్రారంభం కానుండటంతో, సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చి యువ ఆటగాళ్లను పరిశీలించాలని బోర్డు భావిస్తోంది. ఈ క్రమంలోనే భారత జట్టులో కీలకమైన మూడో స్థానంపై మాజీ ఆటగాళ్ల మధ్య చర్చ మొదలైంది.

ప్రస్తుత దేశవాళీ లీగ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు జట్టు తరపున దేవదత్ పడిక్కల్ అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నారు. ఇప్పటివరకు ఆడిన 12 మ్యాచ్‌ల్లో ఆయన దాదాపు 172కు పైగా స్ట్రైక్ రేట్‌తో 367 పరుగులు సాధించాడు. బెంగళూరు జట్టులోనూ ఆయన మూడో స్థానంలోనే బ్యాటింగ్ చేస్తున్నాడు. పడిక్కల్ గత కొన్నేళ్లుగా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని, ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొనే విధానాన్ని ఎంతో మెరుగుపరుచుకున్నారని అశ్విన్ ప్రశంసించాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్, పడిక్కల్‌కు టెస్ట్ జట్టులో సుదీర్ఘ కాలం పాటు అవకాశాలు ఇవ్వాలని కోరారు. గతంలో స్పిన్నర్లను వెనుక అడుగు వేసి ఆడే పడిక్కల్, ఇప్పుడు స్వీప్, రివర్స్ స్వీప్ వంటి వైవిధ్యమైన షాట్లతో పాటు అడుగుల కదలికలను చక్కగా ఉపయోగిస్తున్నారని గుర్తుచేశాడు.సాయి సుదర్శన్ ఎంపికపై ప్రశ్నలు..

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్‌కు దూరమయ్యాక, శుభ్‌మన్ గిల్ సారథ్యంలో భారత జట్టు కొత్త శకంలోకి అడుగుపెట్టింది. అయితే, మూడో స్థానం కోసం సాయి సుదర్శన్‌ను ఎంపిక చేయడంపై అశ్విన్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. గత దేశవాళీ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసినందుకే సుదర్శన్‌కు అవకాశం దక్కిందని, కానీ పడిక్కల్ అంతకంటే మెరుగైన అర్హత కలిగి ఉన్నారని అభిప్రాయపడ్డాడు. సుదర్శన్ ఇప్పటివరకు ఆడిన 11 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో కేవలం 27 సగటుతో 302 పరుగులు మాత్రమే చేసి సాధారణ ప్రదర్శనకే పరిమితమయ్యాడు. దీంతో భవిష్యత్తులో ఆయన స్థానంపై ప్రశ్నలు రావడం సహజమని, ఇది పడిక్కల్ పునరాగమనానికి మార్గం సుగమం చేస్తుందని అశ్విన్ పేర్కొన్నాడు.ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మొగ్గు..

తాజా నివేదికల ప్రకారం, భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా దేవదత్ పడిక్కల్ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. పడిక్కల్ ప్రతిభను గంభీర్ ఎంతగానో విశ్వసిస్తున్నాడు. గతంలో ఆడిన 2 టెస్టుల్లో పడిక్కల్ ఒక అర్ధ శతకంతో తొంభై పరుగులు




చేశాడు. అంతేకాకుండా, రంజీ ట్రోఫీ దేశవాళీ సీజన్‌లో కేవలం 10 ఇన్నింగ్స్‌ల్లోనే 2 శతకాలు, ఒక అర్ధ శతకంతో 60కి పైగా సగటుతో 543 పరుగులు సాధించి సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ గణాంకాల ఆధారంగా జూన్ నెలలో జరిగే టెస్టులో పడిక్కల్ బరిలోకి దిగడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In